# ప్రతీకారం

యర్రంశెట్టి శాయి



"లంచ్‌కి కూడా వెళ్ళకుండా టైప్ చేస్తున్నారేమిటి?" చంద్రా అడిగాడామెను నవ్వుతూ

అరుణ ఉలిక్కిపడింది టైప్‌చేయడం ఆపి అతని వంక ఆశ్చర్యంగా చూపింది సందేహం లేదు అతను తనతోనే మాట్లాడుతూంట ఏం జవాబు చెప్పాలో తెలీడంలేదామెకి ఇంతవరకూ తనతో ఇంత ఆదరంగానూ ఇంత అభిమానంతోనూ మాట్లాడిన వారే లేరు అసలు తనతో సరిగ్గా మాట్లాడిందెవరని? ఆడ గుమాస్తాలతో సహా అందరూ తనని

మృగాన్ని చూపినట్లు చూడ్డమే అక్కడికి అంద విహీనురాలిగా పుట్టడం తన తప్పయినట్లు: కావాలనే ఈ అవతారం దాల్చినట్లు మరిప్పుడీ చంద్రం అనే అతను మిగతా వారిలా ప్రవర్తించక ఇంతటి ఆదరాభిమానాలు కురిపించడం ఎందుకనో? అతనీ ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్‌లో వచ్చి వారం రోజులు కూడా కాలేదింకా వచ్చిందగ్గర్నుంచీ గమనిస్తోనే వుంది తను అందరితోనూ కలివిడిగా, సరదాగా వుంటున్నాడు. జానకి భారతీ సుధ అప్పుడే అతనిమీద కన్ను వేసినట్లు

తనకి అనుమానం వాళ్ళకి తనలాగానే యింకా వివాహం కాలేదు కానీ తనలాగా అంద విహీనులు కాదు అంచేత ఆఫీసు లోని మొగ గుమాస్తాలందరూ ఆఖరికి ఆఫీసరుతోసహా - వాళ్ళతో తేనెలొలికేలా మాట్లాడతారు కబుర్లుచెప్తారు జోకులేస్తారు నవ్వుతారు , నవ్విస్తారు ఆఫీసొదిలాక వంతుల ప్రకారంహోటళ్ళకు తీసుకెళ్తారు కానీ అదే తన దగ్గరకొచ్చేసరికి మొహం తిప్పుకొంటారు ఎంతో అవసరంవుంటేనే గాని మాట్లాడరు అప్పుడు కూడా ఎంత త్వరగా వదిలించుకొంటామా అని చూస్తూంటారు తన వెనుక పిల్లికూతలు వేస్తుంటారు తనమీద జోకులు వేసు కొంటూంటారు ఆఫీసరుకూడా అంతే! తననసలు ఏ కాగితం గురించీ పిలవడు డిక్టేషన్ చెప్పడు ఒకవేళ తనే మరే దయినా విషయంలో వెళ్తే "వెళ్ళి హెడ్ క్లర్క్‌తో మాట్లాడు" అన్జెప్పి బయట గ్గెంటేసినంత పన్జేస్తాడు ఇంత కాలానికి ఇంత మందికి విరుద్ధంగా చంద్రం ఒకడు కనిపించాడు తనకి అతను తనతోకూడా మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నాడు తనను చూసి నవ్వటం లేదు, హేళన చేయటం లేదు అయినా తనతనివి పట్టించుకో లేదు నమ్మలేదు ఇవాళ కాపోతే రేపయినా అతనూ అందరిలానే మారిపోతాడనీ, తనను అవమానించే కార్యక్రమాల్లో పాల్గొంటాడనీ అనుమానం

"అబ్బే నేను లంచ్‌కి వెళ్ళటం అలవాటు లేదు " తడబడుతూ జవా బిచ్చింది అరుణ

అతను గట్టిగా నవ్వాడు

"భలేవారే! లంచ్‌కి అలవాటేమిటి? కాసేపు విశ్రాంతి కూడా అవసరం అందరి కీనూ! పదండి" చిరునవ్వుతో అన్నా డతను

అరుణ ఆనందంతో ఉక్కిరిబిక్కి రయింది తను కలకంటోందా, లేక ఈ మాటలన్నీ నిజంగానే వింటోందా? అంద మైన జానకి, భారతి వుండగా ఇతను తన మీద శ్రద్ధ చూపుతున్నాడేమిటి? అతని లాంటి అందగాడు కోరాలేగానీ వాళ్ళిద్దరూ ఎగిరి గంతేసి వప్పుకుంటారు మరి యితను


ఓ సారి అతనివంక చూసింది అరుణ అతని పెదాల మీద చిరునవ్వు అలానే వుంది అతని కళ్ళు అలాగేసూటిగా నిష్క ల్మషంగా చూస్తున్నాయ్ ఊహ! చంద్రం తనతో పరిహాసాలాడటం లేదు మన స్ఫూర్తిగానే తనని ఆహ్వానిస్తున్నాడు

"పదండి "నెమ్మదిగా అంటూ లేచి అతని పక్కనే నడవసాగిందామె నడు స్తోంటే శరీరమంతా గాలిలో తేలిపోతు న్నట్లుంది ఓ పురుషుడి పక్క నడవడం అదే మొదటిసారి

"మీరు అలా అందరికీ అంటీ అంట నట్లు వుండిపోతే ఎలా? నలుగురితో సర దాగా కలివిడిగా వుండాలండీ!" నవ్వుతూ చెప్పుకుపోతున్నాడతను

అరుణకు మరేదే లోకం నుంచి ఆ మాటలు వినిపిస్తున్నట్లున్నాయ్

"ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని బాధిం చాలని ఏమయినా అన్నారనుకోండి, అయినా మీరు పట్టించుకోకూడదు చిరు నవ్వే వారికి సరయిన జవాబు "




అరుణ ఆశ్చర్యం మరింత ఎక్కువయింది.

అయితే యితగాడికి అన్ని విషయాలూ తెలుసన్న మాట. తనని అందరూ హింపిస్తోన్న విషయం కనిపెట్టాడన్న మాట!

కాంటీన్‌లో అందరి కళ్ళు తామిద్దరి వేపే కేంద్రీకరింపబడి వుండటం గమనించింది అరుణ. అందరి నోళ్ళూ మూతబడిపోయినయ్. అందరూ నిశ్శబ్దంగా చూడసాగారు.

"రండి! ఇలా కూర్చుందాం!" ఖాళీగా వున్న ఓ టేబుల్ దగ్గర కూర్చుంటూ అన్నాడతను.

అరుణ అతని కెదురుగ్గా కూర్చుంది. ఇద్దరికీ కాఫీ తెప్పించాడతను.

"ఎంతకాల మయింది, మీరీ ఉద్యోగంలో కొచ్చి?" అడిగాడతను కాఫీ తాగుతూ.

"రెండేళ్ళు ...అంటే అంతకుముందు ఓచోట టెంపరరీగా రెండేళ్ళు చేశాను లెండి ..."

అతనూ తన విషయాలు చెప్పాడు.

"నేను జాయినయికూడా రెండేళ్ళు దాటుతుంది లెండి. అసలు మా వూరు ఇదే! అక్కడినుంచి ఇక్కడికి ట్రాన్స్‌ఫర్‌లో రావడానికి బ్రహ్మ ప్రయత్నం చేయాల్సి వచ్చిందనుకోండి. మావాళ్ళంతా ఇక్కడే ఉన్నారు. మా అమ్మా, నాన్నా, తమ్ముడూ, చెల్లాయ్—మరి నేనొక్కడినీ అక్కడెందుకు?...."

అరుణ తన్మయత్వంతో వింటోందతని మాటలు.

ఎవరో ఆత్మీయుల్తో మాట్లాడుతున్నట్లు ఉన్నయ్యాతని మాటలు. అతని

ఇంటి విషయాలుకూడా స్వేచ్ఛగా చెప్పే స్తున్నాడు అలాగే మధ్యమధ్యలో తన గురించికూడా అడిగి తెలుసుకొంటున్నాడు

లంచ్ టైమ్ దాటిపోయిన కాసేపటి వరకూ కబుర్లలోనుంచి బయటపడలే దెవ్వరూ

"అయ్యో! మాటల్లో టైమ్ చూసుకోనే లేదు పదండి హెడ్‌క్లార్క్ మనకోసం ఎదుర్చూస్తూంటాడేమో! " నవ్వుతూ అనేసి ఆఫీస్‌వేపు నడిచాడు అరుణ అతన్ని అనుసరించింది సుధ చూసీచూడ నట్లు ఊరుకొంది కాని జానకీ, భారతీ వాడి పోయిన మొఖాల్తో తనను చూడటం గమ నించింది అరుణ ఆ క్షణంలో ఆమెకి అపరిమితమయిన ఆనందం కలిగింది ఆ సాయంత్రం ఆఫీసునుంచి బయటపడే సమయానికి మళ్ళీ కలుసుకొన్నాడతను

"మీ ఇల్లెక్కడ అరుణగారూ?"

చెప్పింది అరుణ

"ఓహో ఊరి బయటన్న మాట పదండి! సగందూరం నేను మీకు కంపెనీ ఇస్తాను మా ఇంటికి అటునుంచికూడా వెళ్ళవచ్చు "

అరుణ చకితురాలయింది

"ఏమిటితను? తను తప్పితే స్నేహానికి మరెవరూ నచ్చలేదా అతనికి" అనుకొంది ఆనందంగా

ఆమెతోపాటు కొంచెం దూరం నడిచి విడిపోయాడతను

ఆ రాత్రి అరుణకు చాలాసేపటివరకూ నిద్రపట్టలేదు అన్నీ చంద్రం గురించిన ఆలోచనలే కళ్ళు బలవంతంగా మూసు కొంటే అతనిరూపం ప్రత్యక్షమవుతోంది అతని మాటలు, అతని అందం, అతని చొరవ—అన్నీ మనసుకి గిలిగింతలు పెడుతున్నయ్ అతనికి తనమీద ఎందు కింత అభిమానం కలిగింది? ఈ ప్రశ్నకు జవాబు దొరకడం లేదు ఎంత ఆలోచిం చినా! నిద్రపట్టిన కొద్దిసేపూ కలలు! అతనూ తనూ అందమయిన ఓ ప్రదే శంలో కూర్చుని కబుర్లు చెప్పుకోవడం తను పరిగెడుతూంటే అతను వెంబడి పరుగెత్తి తనను పట్టుకొని కౌగలించు కోవడం


అక్కడితో మెలకువ వచ్చేసిందామెకి అప్పుడే తెల్లవారుతోంది అరుణకు ఆశ్చర్యం, భయం రెండూ కలిగినయ్ అదేమిటి, అలాంటి కల వచ్చింది అతనూ తనూ కౌగలించుకోవడ మేమిటి? కలలు మనసులోని కోరికలకు ప్రతిరూప మంటారు అదే నిజమయితే మరి తన మనసులో అలాంటి కోరిక ఉందా? ఛీ! తనేం అంతటి స్థితికి దిగజారిపోలేదు ఏదో కొద్దిసేపు అభిమానంగా మాట్లాడి నంత మాత్రాన అతన్తో అలాంటి సంబంధం ఎవరూహించుకొంటారు, అతనిక్కూడా అలాంటి ఉద్దేశం ఉంటుం దని తననుకోదు కాని మరి ఆ కలలు

ఆఫీస్ కెళ్ళేసరికి అప్పటికే అతను సీట్లో ఉన్నాడు

"హలో గుడ్‌మాణింగ్ అరుణాజీ!" నవ్వుతూ పలుకరించాడు

ఆ ఆఫీసులో అడుగెట్టాక తనను ఎవ రయినా మొదటిసారిగా విష్ చేస్తున్న రోజది

"గుడ్‌మాణింగ్ " సిగ్గుపడుతూ



అని తన సీట్లోకి నడిచింది అరుణ.

వారం రోజులు గడచిపోయినయ్.

ఆ వారం రోజుల్లోనూ అరుణకు ఎంతో సన్నిహితంగా వచ్చేశాడు చంద్రం. ఆఫీసులో స్టాఫ్ అందరూకూడా ఇప్పుడు వారిద్దరిగురించి పట్టించుకోడం మానేశారు. అయితే అప్పుడప్పుడు వారు అనుకొనే మాటలు విన్న అరుణకు మనసు చివుక్కు-మంటూండేది.

"కాకిముక్కుకి దొండపండు లాగా దీని మొఖానికి భలేవాడిని పట్టిందే." "

"అంతేరా బాబూ! అందమయిన మగాడికి అందంలేని ఆడదీ, అందగత్తెకి కురూపి మగాడూ రాసిపెట్టి ఉంటారుట .. "

ఇలాంటి మాటలెన్నో—

ఆ కాసేపూ బాధపడ్డా వెంటనే తేరుకొని వాటిని మర్చిపోడానికి ప్రయత్నించేదామె.

"ఇవాళ సాయంత్రం మీకేమయినా ప్రోగ్రాం ఇందా?" ఓ రోజు అడిగాడు చంద్రం.

"ఎందుకూ?"

"ముందు సమాధానం కావాలి . ."

"ఏమీలేదు. అసలు నాకున్న వ్యాపకాలల్లా ఆఫీసూ, ఇల్లూ—అంతే" నవ్వుతూ అంది అరుణ.

"అలాగయితే సాయంత్రం అలా ఎగ్జిబిషన్ వేపు వెళ్ళొద్దాం-రాకూడదూ?" అడిగాడతను.

కొద్దిక్షణాలు ఏం చెప్పాలో తెలీలేదు అరుణకి. ఒకవేళ వప్పుకొంటే అతనికి తనమీద తేలికభావం ఏర్పడుతుందేమో! ఒకవేళ వప్పుకోకపోతే కోపం రావచ్చు.

కొంటాడు. తనంటే చులకన ఏర్పడినా ఫరవాలేదు. కానీ అతను క్రోడానికి మాత్రం వీల్లేదు.
సరే...." అంది అరుణ.
'సాయంత్రం ఏడింటికి నేను ఎగ్జి ి మెయిన్ గేటుదగ్గరే ఎదుర్చూస్తాను సం!" నవ్వుతూ చెప్పి వెళ్ళిపోయా ను.
ఆ సాయంత్రం త్వరగా ఇల్లు చేరు ఎ చాలాకాలం క్రితం కొన్న కొత్త మొదటిసారి కట్టుకొందామె. చాలా లం తర్వాత అద్దంముందు కూలబడి లాసేపు అలంకరణ చేసుకొంది. రిగ్గా ఏడయ్యేసరికల్లా ఎగ్జిబిషన్ చేరుకుం ామె.
చంద్రం తనకోసం ఎదురుచూస్తూ కనిపించాడు.
"చెప్పిన టైముకి వచ్చేశారే ..." నవ్వుతూ అన్నాడతను. అతను ధరించిన బట్టల్లో ఎంతో అందంగా, హుందాగా కనిపిస్తున్నాడతను. కొద్ది క్షణాలు అతని నుంచి దృష్టి మరల్చలేకపోయిందిఅరుణ. ఇతను తనంటే ఎందుకింత అభిమానం చూపుతున్నాడు? తన సాన్నిధ్యాన్ని ఎందుకు కోరుతున్నాడు? ఒకవేళ తనని ....ప్రేమిస్తున్నాడా?....లేక ఇదంతా కేవలం స్నేహంలాంటిదేనా? ఏవేవో నవ్వుతూ మాట్లాడుతూ నడుస్తున్నాడు చంద్రం.
అరుణ చిరునవ్వుతో వింటోన్నట్లు నటిస్తోంది కాని మనసంతా మాత్రం ఆలోచనల్తో నిండిపోయింది.
"ఉహూ! ఇది ఖచ్చితంగా ప్రేమే! లేకపోతే అతను తనతో ఇలా విహారాలు చేయాలని కోరుకోడు. కాని తనలాంటి అందవిహీనురాలు అతనిలాంటి అందగాడిని ఎలా ఆకర్షించిందో తెలీటంలేదు. ఇదంతా తన అదృష్టమో, లేక అతని దురదృష్టమో అయి ఉండాలి.
ఎగ్జిబిషన్ నుంచి బయటపడేసరికి రాత్రి పదయిపోయింది. ఇద్దరూ విడిపోయి ఎవరిల్లు వారు చేరుకొన్నారు. ఆ రాత్రి అరుణకు పంచరంగుల కలలొచ్చినయ్, అతనిగురించి. మర్నాడు ఆఫీసులో అరుణను చూచి అందరూ ఆశ్చర్యపోయారు. ఆమె ఎంతో చక్కని అలంకరణ చేసుకొంది. ఆమె కళ్ళు వింత కాంతితో మెరుస్తున్నయ్. ఆమె మొఖంలో ఆనందం తొణికిసలాడుతోంది. ఆమె పెదాలమీద చిరునవ్వు విరిసింది. ఆమెలోని మార్పుకి కారణమేమిటా అని ఎంత ఆలోచించినా ఎవ్వరికీ అర్థం కాలేదు.
కొద్ది రోజులు గడిచిపోయినయ్. అరుణ, చంద్రంల అనుబంధం మరింత గట్టిపడింది. అతని మీద మరిన్ని ఆశలు పెంచుకుందామె. కాని హఠాత్తుగా ఓ రోజు అతను తెచ్చిచ్చిన శుభలేఖ చూసి నిర్ఘాంతపోయింది. అది చంద్రం వివాహానికి సంబంధించినది. వధువు ఎవరో కాదు. తమ సెక్షన్లోనే ఎప్పుడూ తలొంచుకొని పనిచేసే సుధ. ఏమిటీ ఘోరం? కబుర్లూ, కాలక్షేపం తనతోనూ, వివాహం సుధతోనా? ఎందుకిలా చేశాడు చంద్రం? సుధ అందగత్తె! కాని అలాంటప్పుడు ఆమెతోనే స్నేహంగా మసలా




ల్సింది. తనతో—మిగతా అందరిలానే ప్రవర్తించి ఉంటే సరిపోయేది. అందరిలోనూ అతనూ ఒకడని నిర్ణయించుకొని ఊరుకొనేది. తనని కలల్లో ఇంతదూరం ప్రయాణింపజేసి ఇప్పుడు ఈ చిత్రవధేమిటి? కళ్ళల్లో నిండి ప్రవహించడానికి సిద్ధంగా ఉన్న కన్నీళ్ళని తన కర్చీఫ్‌తో తుడుచుకొందామె.

"పెళ్ళికి తప్పక వస్తారు కదూ?" నవ్వుతూ అడిగాడతను.

"బహుశా రాలేనేమో! ఆరోజే మా బంధువు లింట్లో కూడా ఓ వివాహం ఉంది..." పొడిగా అందామె.

అతను వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం అతనిని కలుసుకోకుండానే ఇంటికి వెళ్ళిపోయిందామె. మర్నాడు ఆఫీసుకి రాలేదు. నెలరోజులు శెలవు పెట్టినట్లు తెలిపింది చంద్రానికి. ఇంట్లోనే కూర్చుని రాత్రింబగళ్ళు పిచ్చిదానిలా ఆలోచించసాగింది అరుణ. తను నిజంగా తెలివితక్కువది. అతను తనను ప్రేమిస్తున్నాడని అనుకోడమే తన తెలివితక్కువతనం.

కానీ అతనిలా ప్రవర్తించడం కేవలం తనను అవమానించడానికే! ఆఫీసులో ఇంక తన పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. మరింత హేళనకు గురి అవుతుంది. చాలా రోజులవరకూ మామూలు మనిషి కాలేకపోయిందామె. చంద్రాన్ని తలుచుకొంటేనే ఆమె హృదయం భగ్గున మండుతోంది. ఆతని మీద ప్రతీకారం తీర్చుకోవాలి. కాని ఎలా అనేదే తెలీటంలేదు. కొద్దిరోజుల తర్వాత ఆమెకు తెలిపింది. ఆ ప్రతీకారం

ం ఉంటున్న వీధిలోనే ఓ ఇంటి
ందు గదిలో రామారావ్ అనే పేరుతో
ంటోంది. అతను ఎన్నో రోజుల్నుంచీ
వని తినేసేలా చూడటంకూడా తనకు
లుసు. అయితే చంద్రం గుండెల్లో
ండటంవల్ల అతనిని పట్టించుకోలేదు
ను. అతనెవరో తెలీదు. ఏదో ఆఫీసులో
ఉద్యోగం చేస్తుంటాడు. ఉదయమే వెళ్ళి
పోయి మళ్ళీ మధ్యాహ్నానికి గది చేరు
కొంటాడు. గదిలో అతనొక్కడే.
ఓసారి ఓ అమ్మాయి అతని గదిలోంచి
ముసుగేసుకొని బయటకు రావడం
చూసింది తను. దాన్నిబట్టి అతను చాలా
నీతిమంతుడనికూడా అర్థమయింది. ఆ
సాయంత్రం అటువేపు నడుస్తూ అతని
గదివేపు పరీక్షగా చూసింది. సరిగ్గా ఆ
సమయానికే అతనూ తనవేపు చూసి
పలకరింపుగా నవ్వేడు. తనూ అప్రయ
త్నంగా నవ్వింది అరుణ.

"రండి! కాసేపు కూర్చుని వెళ్దురు
గాని. .." చాలా పరిచయం ఉన్నవాడిలా
పిలిచాడతను.

అరుణకు భయం వేసింది. తను
ఇంతత్వరగా ఈ పరిచయాన్ని ఊహించ
లేదు. అయినా ధైర్యం చేజిక్కించుకొని
చొరవగా అతని గదిలోకి నడిచింది.

"ఇన్నాళ్ళకు మీ పరిచయభాగ్యం
లభించింది. కూర్చోండి ..." కుర్చీ
చూపుతూ అన్నాడు.

కుర్చీలో కూర్చుంది అరుణ.ఆమెకేం
మాట్లాడ్డానికీ తోచడంలేదు.

గది తలుపులు మూసివేసి ఆమె
దగ్గరగా వచ్చాడతను.

"ఇలా మౌనం వహించడం నాకు
నచ్చలేదండీ .." ఆమెమీదకు వంగి
పెదాలమీద ముద్దు పెట్టుకొంటూ
అన్నాడు.

అరుణ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ
మనిషింత చనువు తీసుకొంటున్నా
డేమిటి? అదీగాక తను ఇతని కసలు
యెలా నచ్చింది? తననింతవరకూ ఇంత
దూరం తీసుకువచ్చినవారే లేరే! ఇతనికి
అందంతో పనిలేదా? కేవలం శరీరమే
వాంఛిస్తున్నాడా?

ఏదేమయినా అవన్నీ తన కనవసరం.
తనక్కావలసింది అతని స్నేహం.
ప్రపంచానికంతటికీ తనను ప్రేమించే
వాడు కూడా ఉన్నాడనీ, తనని కోరుకొనే
మనిషి ఉన్నాడని చాటడమే. తనకున్న
అందవిహీనత్వాన్ని కూడా ఆకర్షణగా
భావించే మగళ్ళున్నారని తెలియ
జేయడమే.

కొద్ది క్షణాల్లోనే అతని కౌగిట్లో
ఇమిడిపోయింది అరుణ.

"మీరు ముందు నాకో విషయం
చెప్పండి! నేను మీకెలా నచ్చాను? నా
దగ్గర అందంలేదు. యవ్వనపు పొంగులు
లేవు. మరి మీరు నన్నెందుకెన్ను
కొన్నారు?"

అతను ఆశ్చర్యంగా ఆమెవంక
చూశాడు.

"దీనికి జవాబు అంత ముఖ్యమా?"

"అవును! నా సంతృప్తికోసం . ."

"నా జవాబు మీకు సంతృప్తి కలి
గిస్తుందో లేదో నాకు తెలీదు. ఒక
విధంగా చెప్పాలంటే నాకు మీలాంటి

స్త్రీలంటేనే ఇష్టం. ఎంచేతో నాకే తెలీదు. అనాకారితనంలోనే ఓ విధమయిన ఆకర్షణ కనపడుతుంది నాకు. ఇకపోతే దీన్ని 'ప్రేమ' అంటే నే నొప్పుకోను. నా దృష్టిలో అసలు 'ప్రేమ' అనేది లేదు. అదో బూటకపు పదం. వయసులోని స్త్రీ పురుషులమధ్య కలిగేది కేవలం కోరిక. అంటే కామం! అంతే! . ."

అరుణ సంతృప్తిగా విట్టూర్చింది.

"నన్ను మీకు సమర్పించుకోడానికి నేనుసిద్ధంగా ఉన్నాను. అందుకు బదులుగా మీరు నా కోరికలు కొన్ని మన్నించాలి.. "

"ఒక్క పెళ్ళి చేసుకోడం తప్ప— మరేమడిగినా చేస్తాను .. " గంభీరంగా అన్నాడతను.

"పెళ్ళి చేసుకోమని నేనూ మిమ్మల్ని అడగబోవటంలేదు. వివాహంమీద ఆశ ఏనాడో నశించిపోయింది. నాక్కావలసిందల్లా మీరు నాతో సినిమాలకూ, షికార్లకూ తిరగడం! అంతే! ఇంతకంటే ఇంకేమీ కోరను...."

"ఓశ్! ఇంతేనా! సంతోషంగా వప్పుకొంటున్నాను...." ఆమెను గాఢంగా గుండెలకు హత్తుకొంటూ అన్నాడతను. అరుణ ఆనందంతో అతనిని పెనవేసుకుపోయింది.

మర్నాడు ఆమెకోసం అతను ఆఫీసుకొచ్చాడు. తన టేబుల్‌దగ్గరే మరో కుర్చీలో కూర్చోబెట్టి చాలాసేపు నవ్వుతూ మాట్లాడింది అరుణ. ఆఫీసులోని వాళ్ళందరూ వింతగా చూడసాగారతన్ని. అతను వెళ్ళిపోయాక చంద్రం ఆమె దగ్గరకు నడిచాడు.

"ఎవరో మీ కోసం వచ్చినట్లున్నారే...." అన్నాడు నవ్వుతూ.

"అవును....ఈమధ్యనే పరిచయమయ్యాడు! నన్ను ప్రేమిస్తున్నాడట.... వివాహం చేసుకొందామంటున్నాడు...." గర్వంగా అంది అరుణ.

"కంగ్రాచ్యులేషన్స్. నాకు సంతోషకరమయిన వార్త చెప్పారు ..."

"కాని. . నేను అతన్ని పెళ్ళి చేసుకోదల్చుకోలేదు ..."

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాడు చంద్రం.

"ఏమో! అయిష్టంగా ఉంది అతనంటే...."

"అరుణగారూ! అతనంటే మీకెందుకు అయిష్టం కలిగిందో నాకు తెలీదు. కాని నాకు అతనిలో ఏ లోపమూ కనిపించటంలేదు. దయచేసి ఈ అవకాశాన్ని వదులుకోకండి."

"ఆలోచిస్తాను. మీసలహాకు థాంక్స్" అనేసి తన పని చూసుకోసాగింది అరుణ.

అతను వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ప్రతిరోజూ అరుణకోసం అతను ఆఫీసుకు రావడం ఇద్దరూ సాయంత్రం ఎక్కడెక్కడో విహరించడం అందరూ చూస్తూనే ఉన్నారు.

కొద్దినెలలు గడిచిపోయినయ్. ఇప్పుడు అరుణ గురించి ఎవ్వరూ మాట్లాడటం లేదు. ఎవ్వరూ ఆమె అనాకారితనాన్ని పరిహసించడంలేదు. ఆమెను చూసి నవ్వుకోవడంలేదు.

"నాకు ట్రాన్స్‌ఫర్ అయింది. వారం

రోజుల్లో వెళ్ళిపోతున్నాను...." అన్నా డతను ఓ రోజు.

"అలాగా!" అంది అరుణ పొడిగా.

"మరి మీ విషయం ఏమాలోచించారు? మీకిది మూడోనెలనుకొంటాను?"

"నా విషయం నేను చూసుకో గలను...."

"అదిసరే - నావల్ల మీ కేమయినా సహాయం ఉంటుందేమోనని అడిగాను."

"నాకెవరిసహాయమూఅవసరంలేదు."

అన్నట్లే అతను వెళ్ళిపోయాడు వారం రోజుల్లో.

అరుణ గర్భవతి అన్న విషయం ఆఫీస్‌తో సహా ఊరంతా పాకిపోయింది. ఒకటి రెండుసార్లు చంద్రం ఆమెతో మాట్లాడ్డానికి ప్రయత్నించాడుకాని అరుణ పెడసరిగా సమాధానం ఇచ్చింది.

"నా జీవితాన్ని నా ఇష్టం వచ్చినట్లు మలచుకొంటాను చంద్రంగారూ! దయ చేసి నా విషయాల్లో జోక్యం కలిపించుకో కండి ...నా అందం చాలామందిని ఆక ర్షించలేకపోవచ్చు. కాని నాలాంటివాళ్ళను కోరుకొనే మొగాళ్ళుకూడా ఉంటారు.... ఈ విషయం మీరు తెలుసుకొంటే చాలు...."

మర్నాడు అరుణ ఆఫీసుకి రాలేదు. మధ్యాహ్నం పన్నెండింటికి ఆమె ఆత్మ హత్య చేసుకొందన్న వార్త మాత్రం వచ్చింది. ఆ వార్త వింటూనే చంద్రం నిర్విణ్ణుడయిపోయాడు. అతనికి దుఃఖం పొంగుకొచ్చింది.

"సారీ అరుణా! నిన్ను మామూలు మనిషిని చేయాలని నీతో స్నేహం చేసు కొన్నాను. నీ వంటరితనాన్ని పోగొట్టా లనీ, నలుగురితో కలివిడిగా తిరిగేట్లు చేయాలనీ, నీ జీవితంలో ఉత్సాహాన్ని నింపాలనీ నీతో తిరిగాను. కబుర్లు చెప్పాను. అనుకొన్నది చాలావరకూ సాధించాను కూడా! కానీ నువ్వు నా ఉద్దేశాన్ని మరోలా తీసుకొని నేను ప్రేమిస్తున్నానన్న భావం నింపుకొన్నావ్. సుధతో నా పెళ్ళి విషయం తెలిసి నామీద కోపంతో నీ జీవితం నాశనం చేసు కొన్నావ్! అంతే! జరిగిందిదే...." □

